నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 18 జనవరి 2023

ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.5 లక్షలు మంజూరు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షలు మంజూరు చేయడం పట్ల జడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,సర్పంచ్ కండ్లకోయ పర్శరాములు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎంపీ నివాసంలో సర్పంచ్ పర్శ రాములు,మాజీ సర్పంచ్ ముక్కపల్లి శ్రీనివాస్‌లు ఎంపీ ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి రవీందర్ రెడ్డిలను పద్మనాభునిపల్లి గ్రామస్తులు శాలువాలు కప్పి సన్మానించారు. పద్మనాభునిపల్లి గ్రామాభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ కండ్లకోయ స్వామి చరణ్,అంబేడ్కర్ సంఘం నాయకులు వేముల శ్రీనివాస్, రాజేష్,కనకరాజు,స్వామి, ఎం.మహేందర్,గ్రామస్తులు ఉన్నారు.

భూమిని ఇతరులు అమ్ముకున్నారని రైతు ఆత్మహత్యా యత్నం



నవ తెలంగాణ-మిరుదొడ్డి

గత 30 సంవత్సరాలుగా కబ్జాలో ఉంటూ వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కిష్టయ్య భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేయడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మిరుదొడ్డిలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి గ్రామానికి చెందిన మద్దెల పెద్ద కిష్టయ్య 30 సంవత్సరాల క్రితం ఐదెకరాల భూమిని దొరల వద్ద కొనుగోలు చేశాడు. నాటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ధరణిలో జరిగిన పొరపాట్ల కారణంగా కిష్టయ్య భూమి దొరల పేరు మీద నమోదై ఉంది. దీంతో దొరలు కిష్టయ్యకు చెందిన భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నారు. తన భూమిని ఇతరులు అమ్ముకోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన కిష్టయ్య క్రిమిసంహారక మందు గుళికలు మింగాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు.

ఒకే ఒక్కడు..

పది జిల్లాలకు ఇన్‌చార్జి



- సంగారెడ్డి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫీస్‌లో సిబ్బంది ఖాళీ
- ఆహార తనిఖీలు అరకొరే

కల్తీ ఆహార పదార్థాల విక్రయాల జోరు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఒకే ఒక్కడు.. పది జిల్లాలకు అతనే అధికారి. ఏ జిల్లాకు వెళ్లాలన్నా రోజంతా ప్రయాణమే. ఆఫీస్‌లో ఉండలేరు. జిల్లాలు తిరగలేరు. పేరుకు పెద్ద అధికారి. ఆఫీస్‌లో సహాయ అధికారుల పోస్టుల ఖాళీ. ఎక్కడైనా కల్తీ ఆహారం వల్ల ఆరోగ్యాలు పాడైన సంఘటన జరిగితే పరుగు పెట్టి పంచనామా చేయాలి. ఇక నిత్యకృత్యమైన ఆహార కల్తీలపై నిరంతర తనిఖీలేం చేయగలరు. వెరసి కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయాలకు అడ్డూఅదుపులేకుండా పోతోంది. ఒక మండలం, ఒక జిల్లా బాధ్యతలంటే ఏమో అనుకోవచ్చు. ఆ అధికారి ఏకంగా పది జిల్లాలకు ఆయనే బాస్. ఇక ఏ జిల్లా బాధ్యతలు నిర్వహించగలరు. నిత్యం తీసుకునే ఆహార పదార్థాలు, తాగేనీరు కలుషితమైతే ప్రాణాలే పోతాయి. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేయాల్సిన అధికారి పది జిల్లాల బాధ్యతలు చూడాల్సి రావడంతో ఎటూ అందలేకపోతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఏ జిల్లాకూ న్యాయం చేయలేకపోతున్నారు. సంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ మరో తొమ్మిది జిల్లాలకు కూడా ఆయనే ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్‌గా ఉన్నారు. కనీసం ఆయన కార్యాలయంలోనైనా సరిపడ సిబ్బంది, సహాయ అధికారులున్నారా అంటే అదీలేదు. సంగారెడ్డి జిల్లా ఆహార పరిరక్షణ విభాగంలో ఒక గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్, ఇద్దరు ఫుడ్ సేఫ్టీ అధికారులు, ముగ్గురు సహాయకులు, ఒక క్లర్క్ ఉండాలి. ప్రస్తుతం ఒక గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ ఉన్నారు. రెండు ఫుడ్ సేఫ్టీ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ముగ్గురు సహాయలకుగాను ఒక్కరే ఉన్నారు. ఇక్కడ పనిచేస్తున్న గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ ధర్మేంద్రకు అదనంగా మరో తొమ్మిది జిల్లాలు బాధ్యతలున్నాయి. పక్కనే ఉన్న సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చేల్-మల్కాజిగిరి, వికారబాద్, వనపర్తి, మహబూబ్‌నగర్, జోగులాంబ-గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలకు ఇంచార్జీ గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్‌గా ఉన్నారు. ఇవే కాకుండా తెలంగాణలో ఎక్కడైనా అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే ఉండేందుకు ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఆయనే ఇంచార్జీగా ఉన్నారు. ఇన్ని బాధ్యతల్ని ఒక్కరే చూసుకోవాల్సి ఉంది. ఎంత సమర్థుడైనా ఇన్ని జిల్లాలకు బాధ్యతలు నిర్వహించగలరని బావించడం అస్వాస్పదమే అవుతుంది.

కల్తీ మయం.. తనిఖీలు శూన్యం

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆహార పదార్థాలు, తాగునీరు కల్తీ మయంగా మారాయి. నిరంతర తనిఖీలు లేకపోవడం వల్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకం, కల్తీ ఆహార పదార్థాలు, నీటిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రక్షిత తాగునీటి విషయంలో వాటర్ ప్లాంట్ల తనఖీల్లేవు. వాటర్ బాటిల్స్ వ్యాపారం పెరిగింది. కంపెనీల్లో నీటి ప్రమాణాలను తనిఖీ చేయడంలో నిర్లక్ష్యం ఉంది. ఇక హెూటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, కర్రీ పాయింట్స్, స్వీట్ హౌస్, చాపలు, మాంసం, చికెన్ సెంటర్లలో ఎక్కువ రోజులు నిల్వ చేసిన పదార్థాలను విక్రయిస్తున్నారు. పిల్లలు తినే ఐస్‌క్రీమ్స్, బిస్కెట్స్, చాక్‌లెట్స్, ఇతర ఆహార పదార్థాలు కూడా కల్తీ అవుతున్నాయి. పండ్ల విషయంలోనూ కార్బన్ వేసి మక్కబెట్టి విక్రయిస్తున్నారు. సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, సిద్దిపేట, గజ్వేల్, మెదక్, నర్సాపూర్, హుస్నాబాద్, నారాయణఖేడ్, దుబ్బాక వంటి పట్టణాల్లో ఆహార పదార్థాల కల్తీ గురించి పట్టించుకునే పరిస్థితిలేదు.

ఆఫీస్‌లో ఎవరూ ఉండరు

జిల్లా కేంద్ర ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ కార్యాలయంలో అధికారి పది జిల్లాల పర్యటనతో ఎప్పుడు ఉండరు. ఆఫీస్‌లో ఉండాల్సిన ఫుడ్‌సేఫ్టీ ఇన్స్‌స్పెక్టర్లు, సహాయకులు లేనేలేరు. ఒక అటెండర్, ఒక సహాయకుడు మాత్రమే ఉంటారు. ఆహార పదార్థాల తనిఖీ చేసి శాంపిల్స్‌ను పరిశీలించే విభాగం మూతపడిన పరిస్థితి ఉంది. గెజిటెడ్ ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్‌గా ఉన్న ధర్మేంద్రను ఈ విషయం గురించి అడుగగా ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతల రిత్య అన్ని జిల్లాలు తిరగాల్సి వస్తుంది. ఎక్కడా కల్తీ జరగకుండా తనిఖీలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖాతా గ్రామానికి చెందిన దారం రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం రెడ్డి సంఘం తరపున ఐదు వేల రూపాయలను రెడ్డి సంఘం చైర్మన్ దారం జగన్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ దారం భగవాన్ రెడ్డి కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డి తదితరులు ఆర్థిక సహాయం చేశారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



నవ తెలంగాణ-మిరుదొడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని పురోహితుడు రాజగోపాల్ చారి అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామచంద్రస్వామి విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. స్థానిక పెద్ద చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. స్వామివారి నామస్మరణతో భజనలు నిర్వహించారు.

వరి పంట సస్యరక్షణపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-తొగుట

వరి పంట సస్యరక్షణపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ సూచించారు. మంగళవారం మండలంలోని పెద్ద మాసానిపల్లిలో రైతు కొమ్మూరి వెంకట్‌రెడ్డి వరి పంట పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పొలంలో మొగి పురుగు ఉధృతి ఉందన్నారు. మొగి పురుగు నివారణకు మందులను పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతు మెట్టు కనకయ్య పాల్గొన్నారు.

కిచెన్ షెడ్ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలంలోని అర్జున్‌పట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్, కిచెన్ షెడ్ పనులకు సర్పంచ్ భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతుల కోసం ప్రభుత్వం టాయిలెట్స్ కోసం రూ.6 లక్షలు కిచెన్ షెడ్ నిర్మాణం కోసం రూ.3.40 లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు పాల్గొన్నారు

నీరుడి నరసింహులు జ్ఞాపకార్థం క్రీడలు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలంలోని కోల్గురు గ్రామంలో నీరుడి నర్సింలు జ్ఞాపకార్థం మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింలు సేవలు మరువలేనివి అన్నారు. గ్రామంలో క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లం రాజు, ఎంపిటిసి జ్యోతి స్వామి , గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ స్వామి,స్వామి చారి, కొండల్ రెడ్డి వార్డు మెంబర్లు రాజయ్య, బాలకిషన్, యాదయ్య తదితులున్నారు

వధువుకు ఆర్థిక సహాయం



నవ తెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల పరిధిలోని ఖజీపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చింతల ఎల్లవ్వ కిష్టయ్య కూతురు స్వప్న వివాహానికి ఎంజేబీ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మద్దుల నాగేశ్వర్‌రెడ్డి రూ.ఐదు వేల ఆర్థిక సహాయంతోపాటు 50 కిలోల బియ్యం అందజేశారు. రవి శ్రీనివాస్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఖమ్మం పయణం



- వేలాదిగా బీఆర్ఎస్ ఆవిర్భవ సభకు
- ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి తరలిన శ్రేణులు
- కేసీఆర్, హరీశ్‌రావు వెనకాల మేమున్నాం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గులాబీ శ్రేణులు బీఆర్ఎస్ ఆవిర్భవ సభ జరగనున్న ఖమ్మం పమణమయ్యారు. బుధవారం ఖమ్మం జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరగనుంది. జాతీయ రాజకీయాల్లోకి అరంగ్రేటం చేసిన కేసీఆర్ ఖమ్మం సభతో తన తడాక చూపాలనుకుంటున్నారు. ఆ మేరకు భారీ జన సమీకరణ చేస్తున్నారు. వామపక్షాలతో పాటు ఆమ్ ఆద్మీ, ఎస్పీకు చెందిన ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు కూడా హాజరువుతుండడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాల నుంచి కూడా బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా తరలిపోతున్నారు. మంత్రి హరీశ్‌రావు ఖమ్మం సభను విజయవంతం చేసే బాధ్యతలు చూస్తున్నారు. ఏఏ జిల్లాల నుంచి ఎంత మందిని సమీకరించాలనేది పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఆ మేరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లోంచి ఇచ్చిన టార్గెట్ మేరకు జన సమీకరణ జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అందులో భాగంగా మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమంలో కీలకమైంది. సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ఇక్కడి నుంచి కూడా వేలాది మంది జన సమీకరణ చేస్తున్నారు. పార్టీ అధినేత కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ మెప్పు కోసం కోసం ఉమ్మడి జిల్లాకు చెందిన 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలు సైతం తమ బలం చూపుకునేందుకు పోటీ పడి కార్యకర్తలు, జనాల్ని సభకు తీసుకెళ్తున్నారు. టార్గెట్ లేకపోయినా సభ సక్సెస్‌లో తమ నియోజకవర్గమూ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పరిధిలోని స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు భారీగా జనాన్ని సమీకరిస్తున్నారు. ఖమ్మం జిల్లాకు వేలాది వాహనాల్లో జనం బయలుదేరి వెళ్లనున్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్, మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల నుంచి కూడా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఖమ్మం సభకు పయణమయ్యారు. సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు భారీగా సభకు తరలిపోతున్నారు.

సెక్రటేరియట్ ఉద్యోగి సజీవదహనం కేసులో..

మృతుడు ధర్మ కాదు.. కారు డ్రైవర్

పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వైనం



నవతెలంగాణ-టేక్మాల్

మెదక్ జిల్లాలో సచివాలయ ఉద్యోగి సజీవదహనం కేసులో అనూహ్య మలుపు చోటు చేసుకుంది. ఈ నెల 9న టేక్మాల్ మండలం వెంకటాపురం వద్ద కారులో వ్యక్తి సజీవదహనమైన ఘటనలో మృతుడు సెక్రటేరియట్ ఉద్యోగి ధర్మ అని మొదట్లో అందరూ భావించారు. మృతి చెందింది ధర్మ కాదు.. కారు డ్రైవర్ అని ఇవాళ పోలీసులు తేల్చారు. ఇదంతా బీమా డబ్బుల కోసం ధర్మ ఆడిన నాటకం అని చెప్పారు. ధర్మ హైదరాబాద్ సెక్రటేరియేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. ధర్మ భార్య నీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలంలో పెట్రోల్ డబ్బా దొరకడంతో పోలీసులు ఈ కేసులో కొత్త కోణాన్ని పరిశీలించారు. దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు ధర్మ సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా అతను ఇంకా బతికే ఉన్నాడని భావించి దర్యాప్తు కొనసాగించారు. ధర్మ గోవాలో ఉన్నట్లు గుర్తించారు. నిందితుడిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి విచారించగా విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదంలో చనిపోయింది ధర్మ కారు డ్రైవర్‌గా పోలీసులు గుర్తించారు.బీమా డబ్బులొస్తే అప్పులు తీర్చొచ్చని ధర్మ భావించినట్లు దర్యాప్తులో తేలింది. బీమా సొమ్ము కోసమే ధర్మ సజీవదహనం నాటకం ఆడినట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్‌ను హత్య చేసి కారులో ఉంచి పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు చెప్పారు.

త్వరలో మంత్రి హరీశ్‌రావు ఇల్లు ముట్టడి



నవ తెలంగాణ - సిద్దిపేట

భారతదేశంలో విద్యా వ్యవస్థపై అతి తక్కువ బడ్జెట్ కేటాయించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం త్వరలో మంత్రి హరీశ్‌రావు ఇల్లును ముట్టడిస్తామని అఖిల భారతీయ ప్రగతిశీల స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొండ ప్రశాంత్ అన్నారు. మంగళవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల పవర్ ఏంటో కేసీఆర్ ప్రభుత్వానికి చూపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏఐపీఎస్‌యూ ఆధ్వర్యంలో మంత్రుల, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమం లో ఏ ఐ పి ఎస్ యు జిల్లా నాయకులు, సాయి, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవర్షిణికి పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ప్రధాని సమక్షంలో మాట్లాడే అవకాశం



నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీవర్షిణికి పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ప్రధాని మోడీ సమక్షంలో మాట్లాడే అవకాశం రావడం జిల్లాకే గర్వకారణమని జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి అన్నారు. నెహ్రూ యువ కేంద్రం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వక్తృత్వ పోటీలు ఈ నెల 6న సిద్దిపేటలో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ విద్యార్థిని బి.శ్రీవర్షిణి జిల్లా స్థాయి లో ప్రథమంగా ఎంపికయ్యారు. తదుపరి రాష్ట్ర స్తాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవర్షిణికి తెలంగాణ రాష్ట్ర తరపున దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 23న నేతాజీ సూభాశ్ చంద్రబోస్ పుట్టినరోజును పురస్కరించుకుని పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో ప్రధాని మోడీ సమక్షంలో మాట్లాడే అవకాశం వచ్చిందని అన్నారు. అనంతరం శ్రీవర్షిణికి జాతీయ స్తాయి ఆహ్వాన పత్రంతో పాటు హైదరాబాద్ నుంచి ఢీల్లీకి, డిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్‌కు విమానయాన టికెట్స్ అందజేశారు. ఆమెను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. ప్రసాద్, కిరణ్ కుమార్, కళశాల ఐ క్యూ ఏ సి కొ ఆర్డినేటర్ డా. మధుసూదన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అదికారులు డా. ఏం. శ్రద్ధానందం, డా. కె. రాణి, ఎన్ . భైరయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.2.60 కోట్లతో 17వ వార్డు అభివృద్ధి: ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్ష్మి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న 17వ వార్డు అభివృద్ధికి రూ.2.60 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. మంగళవారం 17వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ కిషన్‌రెడ్డి ఆధ్వరంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి ప్రజలకు అందుబాటులో ఉంటూ 30 సంవత్సరాలుగా రాజకీయంగా సేవలందిస్తున్న కిషన్‌రెడ్డిని అభినందించాలన్నారు. మున్సిపల్‌లో ముట్రాజ్‌పల్లి కలవకముందు సర్పంచ్‌గా సేవలందించినట్లు గుర్తు చేశారు. మున్సిపల్‌లో విలీనం తర్వాత కౌన్సిలర్‌గా గెలుపొంది నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. సీసీ రోడ్లు, మురికి కాలువలు పూర్తిచేసేందుకు మొదటి దఫా రూ.2.60 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టితో మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడేము కృష్ణారెడ్డి, కమిషనర్ విద్యాధర్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, వార్డు ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధే సీఎం లక్ష్యం

సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని గజ్వేల్ మండలం బయ్యారం సర్పంచ్ మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఇంటిలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం నుంచి 2014, 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ముఖ్యమంత్రి అయ్యారని గుర్తు చేశారు. కోట్లాది నిధులు కేటాయించి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ టిడిపి గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. గజ్వేల్ అభివృద్ధిని ఎనిమిది సంవత్సరాల్లో 100 సంవత్సరాల్లో వరకు గుర్తుండిపోయే పనులను చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. మరో 20 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. చావు బతుకుల్లో ఉన్న కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ముసలి రాజకీయాన్ని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్నారు. గజ్వేల్ అభివృద్ధిపై రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. బుధవారం జరగనున్న ఖమ్మంలో బహిరంగ సభకు గజ్వేల్ నియోజకవర్గం నుంచి భారీగా తరలి వెళ్తామని చెప్పారు. ఈ సభ దేశ చరిత్రలో నిలిచిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చిన్నారి హార్ట్ సర్జరీకి యువకుల ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామానికి చెందిన 2 సంవత్సరాల పాప శాన్విశ్రీ గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతోంది. చిన్నారి ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం రూ.4 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన పలువురు యువకులు విరాళాలు సేకరించి సుమారు రూ.80 వేలను మంగళవారం చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపరేషన్ కోసం దాతలు ఆర్థిక సాయం అందించాలని చిన్నారి తల్లి మేకల రజనీ కోరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ గతంలో సుమారు 20కి పైగా ఆపదలో ఉన్న కుటుంబాలకు విరాళాలు సేకరించి ఆర్థిక సాయం అందించామన్నారు. ఆపదలో ఉన్నవారికి తమకు తోచిన సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ యువకులు అయిత రాము, లక్ష్మణ్, శంకర్, ఎండీ తాహెర్, రామగల్ల నరేష్, ఉమాకాంత్, అయిత సంపత్, శివ, రాజేష్, గణ, అఖిల్, శ్రావణ్ పాల్గొన్నారు.

దళిత టీచర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

నిజామాబాద్ జిల్లా కోటగిరిలో దళిత టీచర్ మల్లికార్జునను కులం పేరుతో దూషించి అతనిపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని అడ్మిషన్ ఆఫీసర్ ఏవో గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి గ్రామంలో దళిత టీచర్ మల్లికార్జునపై కుల పేరుతో దూషిస్తూ బలవంతంగా దేవుడు గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అతన్ని అవమానిస్తూ గ్రామ వీధుల్లో ఊరేగించి అనాగరిక చర్యలకు పాల్పడిన ఆర్ఎస్ఎస్, బీజేపీ మతోన్మాద దుండగులు చేసిన చర్యలను సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కళావతి, జిల్లా సహాయ కార్యదర్శి లు చొప్పరి రవికుమార్, ఇప్పకాయల శోభ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రం లోని మూడో వార్డుకు చెందిన ఒగ్గు శ్రీశైలంకు రూ.54వేలు, 11వ వార్డుకు చెందిన ఎం డీ.ఫయిమ్‌కు రూ.60 వేలను భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు అందజేశారు. కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం,మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఎండీ.ఖాజా, తుమ్మ శ్రీనివాస్,కోరె శ్రీశైలం, గూడ నాగ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెక్కల్ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



నవతెలంగాణ -మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.1,49,510 వచ్చినట్లు ఆలయ ఈవో విశ్వనాథ్ శర్మ మంగళవారం తెలిపారు. కొబ్బరికాయ వేలం ద్వారా రూ.46,800, లడ్డు ప్రసాదం వేలం ద్వారా రూ.4,516 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, ఉపసర్పంచ్ చొప్పరి బాలయ్య, ఏఎస్ఐ జిల్లా జగదీశ్వర్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ పూజారి వీరభద్రప్ప, ఎస్ఎంసి చైర్మన్ దిలీప్ కుమార్, వార్డు మెంబర్లు నరసింహులు, కవిత, రమేష్, గ్రామస్తులు గొట్టపర్తి వెంకటయ్య, అరే కనకయ్య, విక్రం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రత్న అవార్డు గ్రహీతకు సన్మానం



నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రంగుల రాజు తెలంగాణ రాష్ట్ర బీసీ రత్న అవార్డు పొందిన విషయం తెలిసిందే. మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ తిగుళ్ల జహంగీర్, రాగుల రాములు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల యువజన ప్రధాన కార్యదర్శి, లింగారెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ బాలకిషన్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు, ఆర్టిజన్స్ అందరికీ పీఆర్సీ చెల్లించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ అందరికీ పీఆర్సీ వెంటనే చెల్లించాలని సంగారెడ్డి విద్యుత్ ఎస్ఈ ఆఫీస్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి.. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగులు ప్రభుత్వానికి ఎంత సేవ చేసినా ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. 2022 ఏప్రిల్ నుంచి రావాల్సిన పిఆర్సిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అనేక సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. జీవో 11 ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం సమస్యను పరిష్కరించని యెడల ఆందోళన తప్పదని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, యూనియన్ జిల్లా అధ్యక్షులు వశీం, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ రాములు నాయక్, శ్రీనివాస్ చారి, సురేష్, హనుమంతు, రమేష్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



నవతెలంగాణ-జోగిపేట

ప్రతి ఒక్కరూ క్రీడా ప్రాంగణాలను ఉపయోగించుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జయపాల్‌రెడ్డి అన్నారు. అందోల్ మండల పరిధిలోని డాకూరు క్రీడా ప్రాంగణం ఆవరణలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఖోఖో పోటీల ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. క్రీడల పట్ల ప్రతీ ఒక్కరు ఆసక్తిని కనబర్చాలన్నారు. అనంతరం డాకూర్ బి టీం మొదటి స్థానంలో రావడంతో రూ.10 వేలు, అందోల్ టీం రెండో స్థానంలో నిలవడంతో రూ.5వేలు నగదుతో పాటు బహుమతులను ప్రదా నం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులందరికీ బహుమతులు అందజేశారు. అందోల్ ఎంపీడీవో సత్యనారా యణ, ఎస్సై 2 జైశంకర్, కార్యదర్శి వినీత్, నిర్వాహకులు గణేష్, పీఈటీలు శ్రీనివాస్, కనక ప్రసాద్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హత్నూర

బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వీరన్నగారి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య మంగళవారం ఘనంగా జరిపారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఎలక్షన్ రెడ్డిలు ఈ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూ పార్టీని మండలంలో బలమైన శక్తిగా రూపొందించడంలో కీలకపాత్ర వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అభిమానుల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనపై అభిమానంతో బర్త్‌డే వేడుకలను జరిపిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది అయినా అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఎంపీపీ వావిలాల నర్సింలు, మెదక్ జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్ అలీ, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ కిషోర్, పట్టణ అధ్యక్షులు అజ్మత్ అలీ, వార్డ్ మెంబర్ గౌస్, సాయి, కృష్ణ, సోహెల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరన్నగూడెం పంచాయతీ, కట్టవెనుక గూడెం గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన పొన్నబోయిన మోహన్ గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌కు మండల ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు మంగళవారం తెలియజేశారు. దీంతో ఆయన వెంటనే స్పందించి.. మృతుని భార్య మమతకు మండల యువసేన సభ్యుల ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్, జింక గోపాల్, వీరేశ్, తుజాల్ పూర్ వీరేశ్, దేవుని చెరువు నర్సింలు, పి కరుణాకర్, విజయ్,ఇప్ప నాగరాజు, శేఖర్, భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా అశోక్, కాశీనాథ్ జాదవ్




నవతెలంగాణ-నారాయణఖేడ్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస యూటీఎఫ్) రాష్ట్ర నూతన కమిటీలో నారాయణఖేడ్ మండ లానికి సముచిత స్థానం దక్కింది. మండలానికి చెందిన ఇద్దరికి నూతన కమిటీలో అవకాశం లభించింది. కాగా ఈనెల 13, 14 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలోని మన్నెగూడలో ఘనంగా ఈ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల్లో భాగంగా నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అయితే రాష్ట్ర కమిటీ సభ్యులుగా పిప్రి ప్రాథ మిక పాఠశాల ఉపాధ్యాయులు కంబాపురం అశోక్, హుక్రాన జీ ప్రాథామిక పాఠశాల ఉపాధ్యాయులు కాశీనాథ్ జాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంద ర్భంగా వారికి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే హరిసింగ్, పి.రాజులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం రద్దు కోసం విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమ కార్యాచరణలో భాగమవుతామని అశోక్, కాశీనాథ్ జదవ్‌లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామన్నారు.



బస్సులన్నీ ఫుల్..

నవతెలంగాణ-నారాయణఖేడ్

నారాయణఖేడ్ బస్టాండ్‌లోని బస్సులన్నీ ఉదయం నుంచే ప్రయాణికులతో కిటకిటలాడాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులు తిరుగు ప్రయాణం పట్టడంతో బస్సులన్నీ నిండుగా కనిపిస్తున్నాయి. ఈ సందర్భంగా ఖేడ్ డిపో మేనేజర్ మల్లే షయ మాట్లాడుతూ.. ప్రతి పదిహేను నిమిషాలకు ఒకటి లింగంపల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్‌కు బస్సులు తింపడం జరుగుతుందన్నారు. స్పెషల్ బస్సులు కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణీకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టామన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ధనుంజయ్, ఆర్టీసీ సిబ్బంది పిఆర్‌ఓ పాండు, డీసీ మల్లికార్జున్, శరణయ్య స్వామి, బోర్గి శంకర్, ప్రేమ్‌సింగ్ పాల్గొన్నారు.



యువకులకు క్రీడలు ఎంతో అవసరం

నవతెలంగాణ-న్యాల్‌కల్

యువకులకు చదువుతోపాటు క్రీడలూ ఎంతో అవసరమని గంగ్వార్ సర్పంచ్ జయశ్రీ నిరంజన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గంగ్వార్‌లో నిర్వహించిన వాలీబాల్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతో ఉల్లాసంగా ఈ వాలీబాల్ పోటీలు జరిగాయన్నారు. ఇలాంటి పోటీల్లో పాల్గొని జిల్లా స్థాయిల్లోనూ రాణించాలన్నారు. అందుకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. అనంతరం ఫైనల్ గెలిచిన మొదటి జట్టుకు రూ.5000, రెండో జట్టుకు రూ.3000 అందజేశారు. వాలీబాల్ నిర్వాహకులు ఫరీద్, ఎన్. సుక్కప్ప, జగన్, యువకులు జైపాల్ రెడ్డి, ఉస్మాన్, జహీర్, జాన్వెల్సి జట్టులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం సజావుగా జరగాలి

- ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో రేపటి(గురువారం) నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరి సమిష్టి కృషితో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలసి కంటి వెలుగు కార్యక్రమ నిరహణపై జిల్లా మండల స్థాయి అధికారులు, మండల,నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్, పోలీస్, వైద్యాధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, దీనిని పకడ్బందీగా చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆయా అధికారులు అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం కావాలని సూచించారు.19న ఉదయం 9 గంటలకు కచ్చితంగా కంటి వెలుగు క్యాంపు ప్రారంభం కావాలన్నారు. జిల్లాలో 69 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని మరో 3 బఫర్ టీములను అందుబాటులో ఉంచామన్నారు. 854 వెన్యులలో 17,11,680 మందికి స్క్రీనింగ్ చేస్తారన్నారు.18 ఏండ్లు పై బడిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఎవరికి కంటిచూపు సమస్య రాకుండా లేకుండా నివారణ చేయడమే కంటి వెలుగు ప్రధాన లక్ష్యమన్నారు. పీహెచ్సీ వారీగా టీమ్లను ఏర్పాటు చేశామని, మైక్రో ప్లాన్ షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, టీమ్ వారీగా ప్రొసీడింగ్స్ కూడా ఇచ్చామని కలెక్టర్ వెల్లడించారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు, మెడికల్ ఆఫీసర్లు కోఆర్డినేషన్ తో పనిచేయాలన్నారు. వందకు వంద శాతం డిమానిస్ట్రేషన్ (మాక్ డ్రిల్) ప్రాపర్ గా జరగాలని స్పష్టం చేశారు. ఐదు రకాల రీడింగ్ గ్లాసెస్ ఉండాలని, మెడికల్ ఆఫీసర్ అన్ని సరిచూసుకోవాలన్నారు.జిల్లాలో 64 వేల రీడింగ్ కళ్లద్దాలు అందుబాటులో ఉన్నాయని, రీడింగ్ గ్లాసులు అవసరమైన వారికి స్క్రీనింగ్ అయిన వెంటనే ఇచ్చి పంపాలని సూచించారు. ప్రతి క్యాంప్ ను ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడకూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో రోజుకు 300 మంది, పట్టణాల్లో 400 మందికి కంటి పరీక్షలు నిర్వహించేలా పక్క ప్రణాళికతో చేయాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. ప్రత్యేక అధికారులు కేంద్రాలను ముందుగా తనిఖీ చేసి నివేదికలు అందచేయాలన్నారు. కంటి వెలుగు కంట్రోల్ రూమ్‌ను జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. ఏవేవి ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9494851165 కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది ఎలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండి క్యాంపు వద్ద భద్రత ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజార్షి షా, డీపీఓ, డీఆర్‌డిఓ, డీఎంఅండ్‌హెచ్‌ఓ, జడ్పీ సీఈవో, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, అదనపు పీడీలు, ఏపీఎంలు, మండల నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



కంటి వెలుగుపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-మునిపల్లి

రేపటి నుంచి ప్రారంభమయ్యే రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమానికి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్టు మునిపల్లి మండల వైద్యాధికారి సంధ్యారాణి తెలిపారు. అందుకు సంబంధించి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి అంజనీ దేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో డాక్టర్ సంధ్యా రాణి ఆధ్వర్యంలో సిబ్బందికి మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రికను విడుదల చేశారు.

సీసీ కెమెరాలతో దొంగతనాలకు చెక్



నవతెలంగాణ-న్యాల్‌కల్

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల అదుపు, దొంగతనాలకు అడ్డుకట్ట వేయొచ్చని సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ ఉషా విశ్వనాథ్ అన్నారు. మండలంలోని మామిడ్గి గ్రామంలో సర్పంచ్ చంద్రప్ప ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పంచాయతీ కార్యాలయంలో రిబ్బన్ కట్ చేసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. పంచాయతీ నిధులు రూ.2,30,000తో 16 సీసీ కెమెరాలను అమర్చడం అభినందనీయమన్నారు. ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. చిన్నపిల్లలకు ఫోన్లలో యాప్‌లు ఓపెన్ చేసి ఇవ్వొద్దన్నారు. అపరిచిత వ్యక్తులతో, ఫోన్ కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలన్నారు. కాగా ముందుగా ఆమెకు సర్పంచ్ చంద్రప్ప, గ్రామ నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఆమెతోపాటు డీఎస్పీని, పోలీసులను మర్యాదపూర్వకంగా శాలువాతో, పూలమాలతో సన్మానించారు. మండల పత్రిక విలేకరులు సిద్ధన్న, సత్తార్, శ్రీనివాస్, సిద్దును శాలువాతో సన్మా నించారు. డీఎస్పీ రఘు, రూరల్ సీఐ నోముల వెంకటేశం, మెటల్‌కుంట పీటర్, ఎస్సైలు వినయ్ కుమార్, ఏడుకొం డలు, ఎంపీటీసీ లక్ష్మి, ఉపసర్పంచ్ శరణయ్య స్వామి, బీఆర్ఎస్ నాయకులు తుక్కారెడ్డి, మాణిక్ రెడ్డి, మోహన్, జయరాజ్, విద్యా కమిటీ చైర్మన్ జగన్నాథ్‌రెడ్డి, రమేష్,డీలర్ చంద్రారెడ్డి, పోలీసులు పుండరీకం, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

అందరి భాగస్వామ్యంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నుంచి నియోజకవర్గం వ్యాప్తంగా ప్రారంభంకానున్న కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నియోజకవర్గ అన్ని స్థాయిల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. 18వ తేదీ బుధవారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, 19వ తేదీ నుండి నియోజకవర్గంలో కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతీరోజు ప్రతి గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన శిబిరంలో 300 మందికి కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి తక్షణమే నాణ్యమైన రీడింగ్ గ్లాసెస్ అందించడంతో పాటు, ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసరమైన వారికి రెండు వారాలలో ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు పూర్తి అంకిత భావంతో పనిచేస్తే కంటి వెలుగు విజయవంతం అవ్వడమే కాకుండా, గ్రామాలలో మంచి పేరు వస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు సమన్వ యంతో పని చేసి నియోజకవర్గంలో వందశాతం విజయ వంతం చేయాలని కోరారు. కంటి వెలుగు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డాక్టర్ మనోహర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కోనాపూర్‌లో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్



నవతెలంగాణ-సదాశివాపేట

సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామంలో పట్లోళ్ల శివనాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను మంగళవారం రోజున రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా క్రీడాకారులు వారి నైపుణ్యాన్ని వెలికితీసుకునే అవకాశం లభిస్తుందన్నారు. కాగా ఫౌండేషన్ ద్వారా మంచి కార్యక్ర మాలు నిర్వహిస్తున్న పట్లోళ్ళ శివనాగప్ప మెమోరియల్ ఫౌండేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగా రెడ్డి డీఎస్పీ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, శోభ, రాణి, సంగన్న, ఎంపీటీసీ అల్లం లలిత, నిర్వాహకులు పట్లోళ్ల చంద్రశేఖర్, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజ నేయులు, ఎంపీటీసీ సునీత సుధాకర్, సర్పంచ్ల ఫోరం అధ్య క్షులు మునిగే నవీన్, యేసయ్య, శేఖర్, నగేష్, సలావుద్దిన్, హరిపొద్దిన్, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా చెరువులో పడి యువకుడు మృతి

- కుంటకట్టపై మద్యం సేవించిన స్నేహితులు
- చంపివేసి కుంటలో పడేశారంటూ కుటుంబీకుల ఆరోపణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

అనుమానస్పదంగా చెరువులో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లక్డారం గ్రామానికి చెందిన జోగన్న(24) అదే గ్రామానికి చెందిన సాయి, రాజులతో కలిసి సోమవారం రాత్రి గ్రామ శివారులో గల గుర్రాల కుంట కట్టపై మద్యం సేవించారు. అనంతరం మద్యం మత్తులో గొడవగా జరగగా.. జోగన్న నీటిలో పడిపోయాడు. ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో మిగతా ఇద్దరు ఎవరికీ చెప్పకుండా ఇంటికి వెళ్లిపోయారు. మంగళవారం ఉదయం మృతుడి కుటుంబీకులు ఇద్దరినీ నిలదీసి.. కట్ట పైకి తీసుకెళ్లి గొడవ పడుతుండగా సమాచారం అందుకున్న పటాన్ చెరు సీఐ వేణుగోపాల్ రెడ్డి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని నీటిలో నుంచి మృతుడిని వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మిగిలిన ఇద్దరే జోగన్నను చంపేసి కుంటలో పడి వేశారని మృతుడి కుటుంబీకులు ఆరోపించారు. ఈ మేరకు ఎస్ఐ రామ్ నాయుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని పోచమ్మ బస్తీకి చెందిన మేస్త్రి రాంబాబు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతునిది పేద కుటుంబం కావడంతో ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వేత్త, మానవతా వాది, బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి స్పందించి.. అంత్య క్రియలకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కాగా ఆనంద్ కృష్ణారెడ్డి మేలు ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుంటామని.. ఆయనకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



అంబేద్కర్, పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంబేద్కర్, పూలే మహనీయుల ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగ రక్షణ ప్రజలందరి బాధ్యత అని సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)-2023 మహనీయుల క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలు, లక్ష్యాలు ప్రతిభింబించే విధంగా మహనీయుల ఫోటోలు నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటినా సమాజంలోని వివక్ష అసమానతలు తొలగిపోలేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలు ఉన్నత పదవులలో ఉండడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని.. నేడు తాను ఈ పదవిలో ఉండడమే అందుకు నిదర్శనమన్నారు. అంబేద్కర్, పూలే వంటి మహనీయుల ఆశయాల సాధనలో యువత ముందుండాలని వారి స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మంచి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ మహనీయులు అంబేద్కర్, పూలే, కారల్ మార్క్స్, పెరియార్, నారాయణ గురు, సాహు మహారాజ్, నెల్సన్ మండేలా ప్రజల కోసమే జీవితాంతం నిస్వార్థంగా సేవ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎస్ఆర్ శంకరన్, కృష్ణన్ చిత్రపటాలు నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకువచ్చామన్నారు. వారి ఆశయ సాధనకు కేవీపీఎస్ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. ఈ క్యాలెండర్ తీసుకురావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, న్యాయవాది అంబేద్కర్ స్టడీ సర్కిల్ అధ్యక్షులు రామారావు, సీనియర్ దళిత ఉద్యమ నేత నాగన్న , మల్లయ్య లక్ష్మయ్యడాకూర్ మల్లేష్, విద్యాసాగర్ ,నాగరాజు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, న్యాయవాది సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శి రామచందర్ ,రాజు ,మహేష్, నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు దాస్ శ్రీహరి వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ సమస్యను పరిష్కరించండి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఎంఐజి కాలనీలో ఉన్న విద్యుత్ సమస్య పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మియాపూర్‌లోని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ ట్రాన్స్కో డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్ రెడ్డితో మంగళవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరేకపుడి గాంధీతో కలిసి ఆమె పాల్గొన్నారు. సింగల్ ఫేస్, 3 ఫేస్ సమస్యలు, కరెంట్ కోతలు, హెచ్చు తగ్గుదల గురించి మరియు 5 అదనపు ట్రాన్స్ఫార్మర్స్, ఏ.బి స్విచేస్, 11కే.వీ కేబుల్ చేయాలని కార్పొరేటర్ కోరారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ ఈ విద్యుత్ సమస్యల పై ప్రత్యేక చొరవ తీసుకుని నెల రోజుల లోపు పరిష్కరిస్తామని చెప్పినట్టు కార్పొరేటర్ తెలిపారు. అలాగే కాలనీలో విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండటంతో కొమ్మలను తొలగించాలని కోరారు.

ఉన్నత విద్యకోసం రూ.20 లక్షల స్కాలర్షిప్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

కొండాపూర్ మండలంలోని గోపులారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కీర్తి శేషులు మానయ్య గౌడ్ కుమారుడు అవినాష్ గౌడ్ ఉన్నత విద్య కోసం లండన్ వెళ్లనున్నారు. కాగా ప్రభుత్వం తరపున అవినాష్‌కు రూ.20 లక్షల స్కాలర్షిప్‌కు సంబంధించిన చెక్కును మంగళవారం మాజీ శాసనసభ్యులు చింతా ప్రభాకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ గౌడ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ .. ఎంతో శ్రమించి కేవలం ఒకనెల వ్యవధిలో స్కాలర్షిప్ ఇప్పించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా గౌడ సంఘం, కల్లుగీత కార్మిక సంఘం తరపున సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు, చింతా ప్రభాకర్‌కు, కొండాపూర్ మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్, ఎంపీపీ మనోజ్ రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ పాండు, విఠల్, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్ లాడ్ మల్లేష్ సాబేర్, దిడ్డి విఠల్, జలెందర్, గౌడ కుల పెద్దలు మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ చిమనపూర్ కృష్ణ గౌడ్, మాజీ సీడీసీ చైర్మెన్ గౌడ్ చిదురుప్ప ప్రభుగౌడ్, సీనియర్ నాయకులు మల్లగౌడ్, కలబ్‌గుర్ సర్పంచ్ పాండు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో వేముల రోహిత్ వర్ధంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

మనువాదుల, మతోన్మాదుల కుట్రలకు హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో దళిత రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల వ్యవస్థీకృత హత్యకు గురయ్యాడని.. మనువాదంపై విశాల ఐక్య పోరాటమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆధ్వర్యంలో రోహిత్ ఏడో వర్ధంతి సందర్భంగా సుందరయ్య భవన్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థులను ఉన్నత చదువుల నుండి దూరం చేయడానికి ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం కుట్ర చేసిందని రోహిత్ వేముల అన్నారన్నారు. యూనివర్సిటీలోని దళిత విద్యార్థులకు రావాల్సిన ఫెలోషిపులను వైస్ ఛాన్సలర్ నిలిపివేశారని దానిని నిరసిస్తూ వివిధ రూపాల్లో రోహిత్ ఆందోళనలు చేపట్టారన్నారు. నలుగురు దళిత విద్యార్థులను వెలివేయడంతో క్యాంపస్‌లో వెలివాడను ఏర్పాటు చేసుకొని రోహిత్ వేముల న్యాయం కోసం పోరాడారని గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తితో మనువాదం, మతోన్మాదం, బీజేపీ ప్రభుత్వం కాషాయపు విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింహులు, శివకు మార్, జిల్లా సహాయ కార్యదర్శులు రామచందర్, మహేష్, రాజు నాయకులు మల్లేశ్ ప్రభాకర్, దాసు, గంగారాం సంతోష్, బస్వరాజ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో రేపు జాబ్‌మేళ

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో రేపు(గురువారం) జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఇంచార్జి జిల్లా ఉపాధి అధికారి రాధిక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీలో 50కి పైగా ప్రొఫెషనరీ ఆఫీసర్లు, 100 జూనియర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల కోసం ఈ మేళ నిర్వహిస్తున్నారన్నారు. ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్ లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో మేళా ఉంటుందన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 28 ఏండ్ల లోపు ఉండాలని, ప్రొఫెషనరీ ఆఫీసర్లకు పోస్ట్ గ్రాడ్యుయేట్స్, జూనియర్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగానికి గ్రాడ్యుయేట్స్ అర్హులన్నారు. జీతం రూ.10 వేల నుండి 16,000 ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010లో సంప్రదించవచ్చన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
బుధవారం 18 జనవరి 2023

పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ వరం

● మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

పేద ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి అన్నారు. గోమారం గ్రామానికి చెందిన కాముని లక్ష్మీనరసయ్య అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.44 వేల సీఎం సహాయ నిధి చెక్కును మంగళవారం హైదరాబాదులోని సునీత రెడ్డి నివాసంలో కాముని నవీన్‌కు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోమారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





చికెన్ ధరలు (కే.జీ)

ఫాంరేటు	- రూ.117
రిటైల్	- రూ. 139
విత్‌స్కిన్	- రూ. 202
స్కిన్‌లెస్	- రూ. 229

రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కె. వెంకటాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ యువరైతు కాశ బోయిన అనిల్ కుమార్ వరి మాగానుల్లో సాగు చేసిన జీరో టిల్లేజ్ మొక్కజొన్న పంటను మండల వ్యవసాయ అధికారి సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ వరి మాగానుల్లో మొక్కజొన్న పంటను నవంబర్ డిసెంబర్ నెలలో వరి కోతల అనంతరం ఒక తేలికపాటి తడి ఇచ్చి మొక్కజొన్న పంటను విత్తుకోవాన్నారు. తాడును ఉపయోగించి 60/20 సెంటీమీటర్ దూరంతో విత్తుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వల్ల దుక్కి దున్నే ఖర్చులు, కూలీల ఖర్చులు తగ్గుతాయన్నారు. అదేవిధంగా తక్కువ నీటితో ఎక్కువ పంటను సాగు చేయవచ్చని, పంట కాలం కూడా తగ్గి తక్కువ సమయంలో అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. అలాగే మిగిలిపోయిన వరిగడ్డి కూడా నేలలో కలిసి నేలలో సేంద్రియ పదార్థం పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత సర్పంచ్ అనిల్ కుమార్, రైతులు దయాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వందే భారత్ రైలు కార్పొరేటర్ల కోసమే



నవతెలంగాణ-చేగుంట

వందే భారత్ రైలును బీజేపీ ప్రభుత్వం కేవలం కార్పొరేటర్ల కోసమే ఏర్పాటు చేసింది తప్ప, పేద ప్రజానీకానికి కాదని బహుజన సమాజ్ పార్టీ చేగుంట మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ విమర్శించారు. చేగుంటలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కార్పొరేట్ల కోసమే వందే భారత్ రైలు ఏర్పాటు చేశారన్నారు. వందే భారత్ రైల్లో రూ.3200లు టికెట్ ధరను వెచ్చించి సామాన్య ప్రజలు ప్రయాణం చేయగలరా అని అన్నారు. ఈ రైలు కార్పొరేట్ల కోసమా, మధ్యతరగతి ప్రజల కోసమా అని ప్రశ్నించారు. దేశ సంపదను మొత్తం ఆదాని అంబానీలకు దోచిపెడుతున్నారని, మోదీ సర్కార్ కార్పొరేట్లకు తొత్తుగా మారిందని ఆరోపించారు. మోదీ పరిపాలన అవినీతికి అద్దం పడుతుందని, మోదీ సర్కార్ మతతత్వ విద్వేషాలు రెచ్చగొట్టడానికి తప్ప, పరిపాలనకు పనికి రాదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు మోదీ సర్కార్ అవలంబిస్తుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.

రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

మెదక్ డీఎస్పీ సైదులు



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని మెదక్ డీఎస్పీ సైదులు అన్నారు. మంగళవారం కోలపల్లి టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు, రహదారి ప్రమాదాల వల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని. బైక్‌పై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని ఆయన సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. రహదారులపై అతివేగంగా ప్రయాణం మంచిది కాదని సూచించారు. ప్రమాదాల నివారణ కోసం వాహనాల తనిఖీ చేపట్టి ఫైన్లు విధిస్తున్నామన్నారు. గత వారం రోజులుగా జాతీయ రహదారి చుట్టుపక్కల గ్రామాల్లో భద్రత వారోత్సవాల గురించి ప్రజలకు అవగాహన కల్పించామని నేషనల్ హైవే సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే సిబ్బంది మధుసూదన్ రావు, వసుంధర దేవి, విజయరావు, ప్రభాకర్ రెడ్డి, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే మదన్ రెడ్డి.మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం వారు వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అంధత్వ నివారణ కోసం సీఎం కేసీఆర్ ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గ్రామాలలోని ప్రజలందరూ ఈ కంటి వెలుగు కార్యక్రమంలో తమ నేత్రాలను పరీక్షించుకొని ఏమైనా కంటి సమస్యలు ఉంటే చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.


పేదకుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఎండి ఫెరోజ్, బేగంల బీద పరిస్థితి తెలుసుకున్న సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం, కిరాణం సామాన్లకు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. కుటుంబ సభ్యులు స్థానిక సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మెదక్ సూపర్ లీగ్ ఫుట్ బాల్ పోటీలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ ఫుట్‌బాల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మెదక్ సూపర్ లీగ్ పేరిట ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు ప్రశాంత్ తెలిపారు. ఈ పోటీలలో మొత్తం మూడు జట్లు పాల్గొన్నాయి. ఇందులో గ్రీన్ వారియర్స్ జట్టు మొదటి స్థానంలో నిలిచి కప్పు కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి, స్థానిక కౌన్సిలర్ జయరాజు కలిసి విజేతకు మెమెంటోలను అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపాల్ గౌడ్, శ్రీనివాస్, మెదక్ ఫుట్‌బాల్ క్లబ్ సభ్యులు ఆనంద్, కరుణాకర్, వంశీ, వినయ్, నవీన్, చైతన్యదాస్, ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

జీవ రసాయన ఎరువులను వాడాలి



నవతెలంగాణ-టేక్మాల్

రైతులు జీవ రసాయన ఎరువులను వాడితే అధిక దిగుబడి సాధించవచ్చని శంకరంపేట ఏడీఏ రాం ప్రసాద్ అన్నారు. ఏ క్లాస్ పూర్‌లో జీవ రసాయన ఎరువులు వాడే పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. పంట వేర్లకు బాస్వరం అందితే ఏపుగా పెరుగుతాయని చెప్పారు. విచక్షణారహితంగా రసాయనిక ఎరువులను వాడితే పంట దిగుబడి తగ్గుతుందన్నారుదీ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ధర్నా





నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ ఎస్ఈ కార్యాలయం ముందు పీఆర్సీ అమలు చేయాలని టీఎస్‌యూఈఈయూ, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఈ జానకి రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ (సీఐటీయూ) యూనియన్ అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ పీఆర్సీని ఇవ్వాలని, అలాగే ఆర్టిజన్స్‌కి కన్వర్షన్ అమలు చేయాలని, ఎస్పీయం పని చేస్తున్న కార్మికులందరికీ జీవో నెంబర్ 11 అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పీఆర్సీ కమిటీని వేసి రిపోర్ట్ ఇచ్చినా నేటికి 2022 పీఆర్సీ అమలు కాలేదన్నారు. 2022 పీఆర్సీతో పాటు 2023 పీఆర్సీని ప్రకటించాలని కోరారు. విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా సబ్‌స్టేషన్లలో నాలుగవ ఆపరేటర్‌ను నియమించాలని కోరారు. నేటితో ఈ పోరాటం ఆగదని రాబోయే కాలంలో కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. అలాగే పీఆర్సీని పెద్దగా ఆశించొద్దని సీఎండీ అనడం బాధాకరమన్నారు. విద్యుత్ సంస్థల ఉద్యోగుల శ్రమను గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, టీఎస్‌యూఈఈయూ నాయకులు స్వామి, రాజు నాయక్ చంద్రబాను, నాగరాజు, సలీం, మల్లేష్, సునీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

రేషన్ బియ్యం తగ్గిస్తే ఆకలి పోరాటం చేస్తాం



నవతెలంగాణ-మెదక్ టౌన్

రేషన్ బియ్యం తగ్గిస్తే ఆకలి పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ హెచ్చరించారు. మెదక్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం కేవల్ కిషన్ భవనంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యం 5 కిలోలు తగిస్తూ బియ్యం పంపిణీ చేయడ దారుణమన్నారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు బువ్వ పెట్టలేని దరిద్రానికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేని పరిస్థితికి కారణమేమిటని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రమని ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపిన మాటలు తూటాల్లా పేల్చడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్ట, కానీ రాష్ట్ర ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేరని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ బియ్యం కోటాను 10 కిలోల చొప్పున ఇవ్వాలని, నిరంతరం రేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి కె.మల్లేశం, నాయకులు దేవయ్య, నాగమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల కేంద్రంలోని ఇరిగేషన్ అతిథి గృహంలో ఈనెల 19వ తేదీన ప్రారంభించనున్న కంటి వెలుగు శిబిరంలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ పరిశీలించారు. కంటి వెలుగు నిర్వహణపై తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయ్ నిర్మలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంధ్య, ఎంపీడీవో నవీన్ కుమార్, ఎంపీఓ తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఏఎన్ఎం రేణుక, కారోబార్ గౌరీ శంకర్, ఆశ వర్కర్లు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శీతల మాత నల్ల పోచమ్మ దేవాలయ ఏడవ వార్షికోత్సవం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని శ్రీ శీతల మాత నల్ల పోచమ్మ దేవాలయ ఏడవ వార్షికోత్సవ ఉత్సవాలను ఈ నెల 18వ తేది నుంచి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు హనుమంత వెంకటరమణారావు, చోటి జగదీశ్వర్, దండు దశరథ, ఆశనుల శ్రీశైలం యాదవ్, ఎల్లపురం శ్రీనివాస్, ఎద్దు మలేష్ యాదవ్, చింతకుంట శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఈ నెల 18న బుధవారం శీతలమాతకు ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన, అమ్మవారి విగ్రహ ఊరేగింపు తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 19వ తేదిన గురువారం చండీయాగం, సామూహిక బోనాల ఊరేగింపు, ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ పూజారి హరికృష్ణ శర్మ, హరిప్రసాద్ శర్మ, బృందంచే వేదమంత్రోచ్ఛరణ మధ్యన కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా టీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్త ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు, ఈ శీతలమాత వార్షికోత్సవ ఉత్సవాలకు నర్సాపూర్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులై విజయవంతం చేయాలని వారు కోరారు.

రంగంపేట అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా

● ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,
● మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ- కొల్చారం

వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట గ్రామ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు అన్నారు. మంగళవారం కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ మంజులా కాశీనాథ్, స్థానిక సర్పంచ్ బండి సుజాత రమేష్‌తో కలిసి ప్రారంభించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లను, జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన క్రీడా ప్రాంగణం, మిషన్ భగీరథ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం మైనార్టీలకు రూ.5 లక్షలతో కబ్రస్తాన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు ముస్లిం సోదరులకు కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎలక్షన్ రెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్, పంచాయతీ రాజ్ డీఈ అమరేశ్వర్, ఏఈ ఇర్ఫా హుస్సేన్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పైతర చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ మచ్చ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు సంతోష్ కుమార్, విపి మల్లేశం, బండి రమేష్, గొకని రాజగౌడ్, సాయాగౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, తలారి దుర్గేష్, మైనార్టీ నాయకులు గౌస్ బాషా, ముజుబ్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ అవిష్కరణ



నవతెలంగాణ-మెదక్ టౌన్

కల్లు గీత కార్మిక సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో మంగళవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రజాక్, మెదక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగేశ్వరరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఉపాధి కలిగే చర్యలు చేపట్టాలని కోరారు. ఆధునిక పరికరాలు ఇవ్వాలని, మారుతున్న పరిస్థితులకనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకు రావాలన్నారు. 2021-22 బడ్జెట్లో కేటాయించిన డబ్బులు టాడి కార్పొరేషన్‌కు ఇవ్వాలని, సేఫ్టీ మోకు, ద్విచక్ర వాహనాలు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. నీరాకు, కల్లుకు తేడా తెలియని బ్రాహ్మణ సంఘాలు వేదామృతం పేరుపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గీత కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిని అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. మెదక్ సూపరిండెంట్ రజాక్ మాట్లాడుతూ గీత కార్మికులందరూ ప్రభుత్వం నిర్వహిస్తున్న హరితహారంలో ఈత, తాటి చెట్లు నాటాలని, చెట్లు నాటే గీత కార్మికులందరికీ ఎక్సైజ్ శాఖ ద్వారా చెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గౌడ సోదరులు వినియోగించుకోవాలని సూచించారు. సంఘం జిల్లా అధ్యక్షులు మల్లా గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లచ్చ గౌడ్, ఉపాధ్యక్షులు రాజన్న గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి విఠల్ గౌడ్, గౌడ జనక్కుల పోరాట సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్, నూతన గౌడ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు యాదయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు అనిల్ గౌడ్, వెంకటయ్య గౌడ్, రాజు గౌడ్, దుర్గా గౌడ్, నారా గౌడ్, బాబా గౌడ్, సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేస్తాం



నవతెలంగాణ -గజ్వేల్ : ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం జరగనున్న బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని వర్గల్ మండలం నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చింత శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నవతెలంగాణతో మాట్లాడుతూ ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభ తెలంగాణ చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. బీజేపీ నుంచి దేశాన్ని కాపాడే ప్రయత్నంలో భాగంగా సీఎం కేసీఆర్ ఈ సభకు శ్రీకారం చుట్టుతున్నట్లు చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కృషితో గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటికి అందుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో మందికి వరంగా మారిందని పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు.

బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

● గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ -గజ్వేల్ : ఖమ్మం పట్టణంలో బుధవారం జరిగే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి పిలుపునిచ్చారు. మంగళవా రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కదిలి రావాలని కోరారు. దేశ చరిత్రలో నిలిచిపోయేలా ఈ బహిరంగ సభను ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నారని చెప్పారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేసీఆర్ తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని మొదటగా గజ్వేల్ ప్రజలు ముందుండి విజయవంతం చేయటానికి కంకణ బద్ధులు కావాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల నుంచి పార్టీ అభిమానులను, కార్యకర్తలను, నాయకులను భారీగా తరలి వెళ్తామన్నారు. దేశ అభివృద్ధి కోసం నాలుగు దిక్కుల తెలంగాణ సంక్షేమాన్ని విస్తరింపజేసి మతతత్వ పార్టీల నుంచి దేశాన్ని కాపాడేందుకు తొలి ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంతో పాటు మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

కంటి వెలుగు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన

● మున్సిపల్ కమిషనర్ ఆర్ వెంకట గోపాల్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో ఆయా కౌన్సిలర్ల సహకారంతో స్వయం సహాయక సభ్యులు కంటి వెలుగు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కంటి వెలుగు వివరాలను పట్టణంలోని ముఖ్య కూడళ్లలో, రేషన్ షాపుల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్, మెప్మా వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేసే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు,

వరి నారు మడులలో మెలకువలు పాటించాలి

వ్యవసాయ సంచాలకురాలు వసంత సుగుణ



నవతెలంగాణ-చేగుంట

వరి నారు మడులలో మొగి పురుగు నివారణకు నారు నాటే వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారుమడికి 800 గ్రా.ల కార్బో ఫ్యూరాన్ 3% గుళికలు లేదా 600 గ్రా.ల ఫిప్రోనిల్ 3% గుళికలు వేసుకోవాలని రామయంపేట వ్యవసాయ సంచాలకురాలు వసంత సుగుణ తెలిపారు. చేగుంట మండలం బోనాల గ్రామ రైతు వేదికలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటలో వచ్చే పురుగులు తెగుళ్ల గురించి, పోషక లోపాల గురించి, రైతులకు వివరిస్తూ వాటి నివారణ పద్ధతుల గురించి తెలిపారు. రైతులు కేవలం రసాయన ఎరువులే కాకుండా జీవన ఎరువులు అయిన పాస్ఫేట్ కరిగించే బ్యాక్టీరియా, ట్రైకోడర్మా విరిడే, అజటో బ్యాక్టీరియా లాంటి ఎరువులు కూడా వాడుకోవాలని సూచించారు. జీవన ఎరువులు వాడడం వలన అవి భూమిలో పేరుకుపోయి ఉన్న భాస్వరం ఎరువును మొక్కకి లభించేటట్లు చేస్తుందన్నారు. ఈ ఎరువులు వాడడం వలన ఫాస్ఫేట్ ఎరువులు వాడడం కొంతమేరకు తగ్గి రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. అలాగే వరి నాట్లను పరిశీలిస్తూ ఈ యాసంగి సీజన్‌లో 1 చదరపు మీటరు వరిలో 44 మొక్కలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఇలా ఉంటే మొక్కకి, మొక్కకి మధ్య సమ దూరం ఉండి గాలి వెలుతురు బాగా సోకి పురుగులు తెగుళ్ల సోకే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, సర్పంచ్ మల్లయ్య, ఉప సర్పంచ్ చిన్న ఎల్లం, రైతు బంధు కో ఆర్డినేటర్ రాజయ్య, రైతులు పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధి కోసం జై భీమ్ సంఘం

● జిల్లా అధ్యక్షులు పాతూరి రాజు



నవతెలంగాణ-మెదక్ టౌన్

దళితుల అభివృద్ధి కోసం జై భీమ్ సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పాతూరి రాజు అన్నారు. జై భీమ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు పాతూరి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉషన్ గళ్ళ మురళీలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు పాతూరి రాజు మాట్లాడుతూ సంఘం నిర్మాణం విషయంలో సభ్యుల మధ్య కోఆర్డినేషన్ లోపించడం వల్లనే ఆలస్యం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ విషయంలో సభ్యులు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఎస్సీల అభివృద్ధి కోసం సైనికుల పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ మురళి మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం నిరుద్యోగ యువతకు చేయూతనివ్వడం కోసం గ్రామాల్లో పర్యటించి విద్యా వైద్యం అభివృద్ధిపై అవగాహన కల్పిస్తూ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని గుర్తు చేశారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుతో ఉన్నటువంటి సంఘం జై భీమ్ సంఘాన్ని జనంలోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల ప్రసాద్, దండోల్ల సామేల్, చిన్నారోల్ల లక్ష్మణ్, చిందు జనార్దన్, తుడుం పెంటయ్య, జాన్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



నవతెలంగాణ-దౌల్తాబాద్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రహీముద్దీన్, సర్పంచ్ ముఖ్యంగారి యాదగిరి అన్నారు. దౌల్తాబాద్ పట్టణానికి చెందిన సయ్యద్ ఖాజా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. దౌల్తాబాద్ యువజన సంఘాల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. టోర్నమెంట్లో మొదటి బహుమతి ఇంద్రుప్రియాల్, రెండో బహుమతి లింగరాజుపల్లి, మూడో బహుమతి దౌల్తాబాద్ జట్లకు అందజేశారు. కార్యక్రమంలో దౌల్తాబాద్ తాజా మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, మాజీ వార్డు సభ్యులు డాకుల్ల మహేష్ గౌడ్ లింగరాజు పల్లి బిజెపి నాయకులు పోతరాజు కనకరాజ్,పూసల గురువయ్య కాంగ్రెస్ నాయకుడు పోషమైన రాజు తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-కొమురవెల్లి

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ తలారి కీర్తన అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం సదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ తలారి కీర్తన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ ఆదేశించడంతో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అక్రమ లే అవుట్ల హద్దురాళ్లను తొలగించాలని మండలంలోని బెల్టుషాపులను మూసి వేసేందుకు సభ ఏక గ్రీవ తీర్మాణం చేసినట్లు ఎంపీపీ సభకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అనురాధ, డిప్యూటీ తహశీల్దార్ వేణుగోపాల్ రావు, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, ఎంపీవో మంజుల, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుద్దెడ శంభుదేవుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నవ తెలంగాణ-కొండపాక

భక్తుల శివనామస్మరణతో దుద్దెడ పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. పురాతన ప్రాశస్త్యం కలిగిన కాకతీయుల శిల్పకలకు అద్దం పట్టే శిల్పకలతో అలరారుతున్న సిద్ధ క్షేత్రంలో ప్రతి ఏడూ ఆనాటి నుంచి నేటి వరకు ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఉత్సవాలకు మంగళవారం అంకురార్పున చేశారు. గణపతి పూజతో ఉత్సవాలను ప్రారంభించారు. స్వామివారికి వివిధ రకాల పూజలు చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్టతో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలలో దాతృత్వాన్ని చాటుకున్న గ్రామానికి చెందిన నర్ర సబిత, రాఘవరెడ్డి కుమార్తె దంపతులు బండి కీర్తి, రాఘవరెడ్డి సుమారు రూ.80 వేల విలువచేసే వెండి శఠగోపం తాంబాలాన్ని స్వామివారికి సమర్పించి స్వామివారి సేవలో తరించారు. వారికి ఆలయ ట్రస్టు చైర్మన్ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ,శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి సభ్యులు మంచాల శ్రీనివాస్, పెద్ది కుమారస్వామి, గోనె శ్రీనివాస్,అమిరిశెట్టి వెంకటేశం,నూనె కుమార్ యాదవ్, అనంతుల నరేందర్ ,మంచాల చిన్న శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, బూర్గుల వెంకటరమణ, పెద్ది నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లిలో బెంచీల వితరణ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ప్రజలకు కూర్చోవడానికి వీలుగా బెంచీలను ముడికే గట్టయ్య జ్ఞాపకార్థం ఆయన కూతురు స్వప్న రమేష్ మంగళవారం సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆవుల చిన్న వెంకటయ్య, ఆవుల యాదయ్య, ఆవుల సంపత్, పొడుపటి రాజేందర్, బింగి గణేష్, పొడుపటి అంబాదాస్, ఆవుల శ్రీనివాస్, ముడిక రాజయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో తోడంగి బాల్ రాజవ్వ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి, దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సూరంపల్లి గ్రామ ఉపసర్పంచ్ బోల్లం స్వామి మంగళవారం 50 కిలోల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ అండగా ఉంటుందని బొల్లం స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని బళ్ళు నాయక్ తండాలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం డీఎంహెచ్ఓ కాశీనాథ్ పరిశీలించారు. కంటివెలుగు శిబిరంలో ఎలాంటి సమస్యలు లేకుండా పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మానస, డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఎంపీడీవో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణ

- ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామానికి చెందిన పులి కృష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. మంగళవారం మండల కాంగ్రెస్ శ్రేణులు పులి కృష్ణను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కవ్వంపల్లి సత్యనారాయణ, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, చీలువేరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలానికి సంబంధించి రూ. 6 లక్షలకు సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి జెడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ జడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు అనారోగ్యాలకు గురై ఉన్నత వైద్యం పొందిన వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆసుపత్రి ఖర్చులను అందించడం జరిగిందన్నారు. వివిధ కారణాల చేత అనారోగ్యం పాలైన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సంబంధిత లబ్దిదారులకు త్వరలోనే అందజేస్తామన్నారు.

మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవపూర్

ఉమ్మడి జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన వృద్ధురాలు చాకలి సత్తమ్మ కుటుంబానికి జగదేవ పూర్ మండల రజక సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు మంగళవారం చిన్నకిష్టాపూర్ గ్రామంలో మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె కుటుంబ సభ్యులకు రూ.5000లు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ ప్రస్తుత సామాజిక పరిస్థితులకు అనుగుణంగా రజకులను చైతన్యవంతులను చేయడం కోసం మండల రజక సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ క్రమంలో రజకులందరూ ఐక్యమత్యంతో ముందుకు సాగుతూ పరస్పరం సహకరించుకోవాలని పేర్కొన్నారు. బాధిత రజక కుటుంబాలకు సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు రాచకొండ యాదగిరి, జూపల్లి రాజశేఖర్, ఎడపల్లి వెంకటయ్య, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు వడ్లకొండ రవి, రాసం కరుణాకర్, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, చిన్నకిష్టాపూర్ గ్రామ రజక సంఘం నాయకులు జూపల్లి మహేశ్, జూపల్లి కనకయ్య, బాగయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన పీఆర్సీని అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి
- యూఈఈయూ రాష్ట్ర కంపెనీ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట

'రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ ఆర్టిజెన్స్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులకు 2022 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రెండో పీఆర్సీని చేస్తామని అసెంబ్లీ సాక్షిగా వాగ్దానం చేసి దాదాపు సంవత్సర కాలం గడుస్తున్నా ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తోంది. వెంటనే 2022 ఏప్రిల్ నుంచి పీఆర్సీని అమలు చేయాలి' అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి, యూఈఈయూ రాష్ట్ర కంపెనీ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట సర్కిల్ ఎస్ఈ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఇంచార్జ్ ఎస్ ఈ మహేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పీఆర్సీ ఇంప్లిమెంట్, ఇతర సమస్యల పరిష్కారం కోసం కార్మికులు అనేక నిరసన కార్యక్రమాలు చేస్తున్న సందర్భంలో అధికారులు కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. నలుగురు పని చేసే సెంటర్లలో ఇద్దరు కార్మికులను తగ్గించి, ఇద్దరితో పని చేయాలని పని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. కేవలం రూ.12,500 వేతనంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం రూ.26 వేల అమలు చేయాలని, లేనిపక్షంలో రాబోయే రోజులలో ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో యు ఈ ఈ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటం మధు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదకర్, జిల్లా నాయకులు అశోక్, రవి, యాదగిరి, భాస్కర్, సుధాకర్, భూపాల్ రెడ్డి, కరుణాకర్, నారాయణరెడ్డి, కనకరాజు, సుమన్, హరీష్, శ్రీనివాస్, రాజు, రమేష్, శ్రావణ, నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ ధ్రువీకరణ

- నాణ్యమైన వెజ్, నాన్‌వెజ్, పండ్ల క్రయ విక్రయాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆదర్శం
- అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట సమీకృత మార్కెట్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ (జాతీయ సేఫ్టీ అండ్‌స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ధ్రువీకరణతో జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. దేశానికే ఆదర్శంగా సిద్దిపేట పట్టణంలో నిర్మించిన సమీకృత మార్కెట్ ప్రజలకు అద్భుతమైన సేవలందిస్తుంది. అన్ని ఒకే ప్రాంగణంలో లభించే రీతిలో మంత్రి హరీశ్‌రావు ఈ సమీకృత మార్కెట్‌కు శ్రీకారం చుట్టారు. నిర్మాణానికి తగ్గట్టుగానే నిర్వహణలో రాజీపడకుండా పరిశుభ్రత, వ్యాపారులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో ఇప్పుడు జాతీయస్థాయి ప్రమాణాలు గల మార్కెట్‌గా గుర్తింపు సాధించింది. ఎల్లప్పుడు పరిశుభ్రంగా, అహ్లాదంగా కనబడేలా నిర్వహించడం వల్ల ఎఫ్ఎస్ఎస్ఏఐ ధ్రువీకరణ లభించింది. ఇటీవల ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతినిధుల బృందం సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మార్కెట్ చూసి పరిశుభ్రత పాటించడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో రెండవది

ఒకప్పుడు దుమ్ము, ధూళి నిండిన రోడ్లపై కూరగాయలు విక్రయించిన వ్యాపారులు, ఇప్పుడు కాలుష్యానికి దూరంగా, పరిశుభ్రమైన వాతావరణంలో అన్ని వసతులతో కూడిన సమీకృత మార్కెట్‌లో వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. రైతులు, వ్యాపారులకు దుకాణాలు ఏర్పాటు చేశారు. సమీకృత మార్కెట్‌లో స్వచ్ఛత, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వ్యాపారం నిర్వహించడం వల్ల సమీకృత మార్కెట్‌కు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఈ రోజు జాతీయ స్థాయిలో గుర్తింపుగా ధ్రువీకరణ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లలో దేశంలోనే, తెలుగు రాష్ట్రాల్లో రెండవ గుర్తింపు పొందిన మార్కెట్‌గా నిలిచింది.

ప్రజలకు స్వచ్ఛమైన కూరగాయలు ఇవ్వాలనేదే నా తపన

మంత్రి హరీశ్ రావు

ప్రజలకు స్వచ్ఛమైన కూరగాయలు ఇవ్వాలనాదే నా తపన. కూరగాయలు, మాంసం, పండ్లు, పూల అమ్మకాలతో పాటు మార్కెట్‌లో స్వచ్ఛత, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్లనే గుర్తింపు లభించింది. స్వచ్ఛమైన కూరగాయలు, మాంసం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. ప్రజా ఆరోగ్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన అభివృద్ధి. వ్యాపారులు, ప్రజలకు సేవలందించడం గర్వంగా ఉంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినందుకు మార్కెట్ కమిటీ పాలక మండలికి, సిద్దిపేట సమీకృత మార్కెట్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.



జాతీయ గుర్తింపు సంతోషకరం.. మంత్రి హరీశ్ రావు కృషికి నిదర్శనం..

మచ్చ విజిత వేణు గోపాల్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్, సిద్దిపేట.

ఎఫ్ఎస్ఎస్ఏఐ ధ్రువీకరణ పొందిన మార్కెట్‌గా సిద్దిపేట మార్కెట్‌కు గుర్తింపు రావడం సంతోషంగా ఉంది. రేపటి సిద్దిపేట ప్రజలకు ముందు చూపుతో మంత్రి హరీశ్‌రావు చేసిన అభివృద్ధికి గొప్ప నిదర్శనం. ఈ సందర్భంగా సిద్దిపేట ప్రజలు, పాలక మండలి పక్షాన మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు.

ప్రజలకు ఇబ్బందులు కలుగొద్దు: కలెక్టర్

నవ తెలంగాణ-కొండపాక



కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలువకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం ఆవరణ చుట్టూ, పక్కన గల ఈవీఎం గోదాంను సీపీ శ్వేతతో కలిసి పరిశీలించారు. సైన్‌బోర్డులు, అదనపు సీసీకెమెరాలతో గట్టి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఈవీఎం గోదాం మొత్తం ప్లాన్ వివరించారు. గోదాం చిన్నగా ఉన్నందున పక్కనే మరో అదనపు గది, గోదాం ప్రహరీపై గట్టి ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్అండ్ఆర్ ఈఈ సుదర్శన్‌ను దీనికి కావాల్సిన ప్లానింగ్ ఎస్టిమెట్ తయారు చేస్తే యుద్ధ ప్రాతిపదికన పుర్తి కావాలన్నారు. అనంతరం ఎలిపాడ్, కోర్టు భవనం, వెటర్నరీ కాలేజీకి ప్రతిపాదించిన ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఏడీ సర్వేయర్ వినయ్ కుమార్ మ్యాప్ ద్వారా మొత్తం నమూనా పటాన్ని చూపించారు. రాజీవ్ రహదారి నుంచి భవనాలకు వెళ్తే రోడ్డు మార్గాన్ని త్వరగా మ్యాప్ రూపొందించి ఎస్టిమేట్ వేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

దామరకుంటలో చిరుతపులి కలకలం

భయాందోళనలో రైతులు



నవతెలంగాణ-మర్కుక్

దామరకుంటలో చిరుతపులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించామని అటవీ శాఖ సెక్షన్ అధికారి షెకావత్ హుస్సేన్, దామరకుంట బీట్ అధికారి జ్యోతి తెలిపారు. మంగళవారం దామరకుంట గ్రామానికి చెందిన పైతరి అజయ్ రోజులాగే తమ పొలం వద్దకు వెళ్లాడని తెలిపారు. పొలంలో తిరుగుతున్న క్రమంలో అతనికి చిరుతపులి పిల్ల కనిపించిందని తెలిపారు. దాన్ని తరిమే క్రమంలో తమపైకి వచ్చిందన్నారు. దీంతో భయంతో పరుగులు తీశారని తెలిపారు. కొద్దిదూరం వెళ్లి వీడియో తీసి ఎంపీటీసీ, సర్పంచ్‌కు సమాచారం ఇచ్చారన్నారు. తమకు తెలియజేయటంతో సంఘటనా స్థలానికి చేరుకుని చిరుత తిరిగిన పొలాన్ని పరిశీలించామని తెలిపారు. అక్కడ చిరుతపులి తిరిగిన ఆనవాలు కనిపించలేదన్నారు. ఇక్కడ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసి రాజమైన కృష్ణ యాదవ్,నాయకులు బాలనర్సయ్య, సంతోష్,వెంకటేష్, చంద్రం తదితరులున్నారు.

కేరళ తరహాలో మున్సిపాలిటీలలో ఉపాధి పనులు చేపట్టాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

కేరళ తరహాలో మున్సిపాలిటీలలో ఉపాధి పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి రాళ్లబండి శశిధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోంగరి వెంకట్ మావో అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో శశిధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి పనులు నిలిచిపోవడంతో కూలీలకు పనులు దొరక్క సుదూర ప్రాంతాలకు వలస పోతున్నారని, ఎక్కువగా రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్నారని వెంటనే ఉపాధి పనులు మున్సిపాల్టీలల్లో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రకరకాల పేరుతో అనేక నిబంధనలు విధిస్తూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి రద్దు చేయాలని కుట్రలు చేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ జరిగిన తర్వాత కూలీలకు పని దినాలు పడిపోయాయని తెలిపారు. ఉపాధితో కాస్తో కూస్తో లభిస్తున్న పనులు కూడా లేకుండా చేసి పేదలను మరింత పేదలుగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలను సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు. రేషన్ బియ్యం ప్రతి ఒక్కరికి కిలో బియ్యం తగ్గించి ఇవ్వడం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ఇలాంటి చర్యలు చేపడుతున్నారని, వెంటనే ఉపసంహరించుకొని రేషన్ కార్డుపై 16 రకాల సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సొంత స్థలం ఉన్న నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు గొర్రె శ్రీనివాస్, తాటోజు రవీంద్ర చారి, మేకల కృపాకర్ బండ రమేష్, గుండు ఐలయ్య గుండ్ర రవీందర్, ఎల్లయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- దుబ్బాక అభివృద్దే తమ లక్ష్యం
- మున్సిపల్ చైర్ పర్సన్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక సమగ్ర అభివృద్దే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి స్పష్టం చేశారు. పురపాలిక పరిధిలోని 20 వార్డులను సుందరంగా తీర్చిదిద్ది జిల్లాలోనే ఆదర్శ పురపాలికగా దుబ్బాకను నిలపడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. మంగళవారం పురపాలిక కేంద్రంలోని 12 వ వార్డులో మహంకాళి దేవాలయం వద్ద తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీ.యు.ఎఫ్.ఐ.డీ.సీ) నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుబ్బాక పురపాలికలోని 20 వార్డుల్లో రూ.6.50 కోట్ల (టీయుఎఫ్ఐటీసీ) నిధులతో నూతనంగా మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలి

- డీడీఎఫ్



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక బస్సు డిపో నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలను కలుపుతూ ఆర్టీసీ బస్సు సేవలను మరింత విస్తరింపజేయాలని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరం (డీడీఎఫ్) అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ కోరారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్‌లో ఆర్టీసీ కార్గో పార్సిల్ సేవల కోసం డీడీఎఫ్ తరపున సొంతగా చేసిన ట్రాలీని దుబ్బాక బస్సు డిపో ఇన్చార్జి మల్లయ్య గౌడ్,సిబ్బంది కాశీనాథ్,శ్రీనివాస్,నిజాం లకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం తీర్థ క్షేత్రాలైన వేములవాడ, యాదగిరిగుట్టలకు బస్సు సౌకర్యాన్ని కల్పించేలా ఆర్టీసీ సేవలను మెరుగుపరచాలన్నారు. ఆ దిశగా అధికారులు, ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. డీడీఎఫ్ కార్యవర్గ సభ్యులు మర్గల రాజేష్, చింత సంతోష్,చారి, అరవింద్ తదితరులు ఉన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల కేంద్రమైన దౌల్తాబాద్‌కు చెందిన మహమ్మద్ కాజా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే ఆమె జ్ఞాపకార్థం మండల కేంద్రమైన దౌల్తాబాద్ బాలుర ఉన్నంత పాఠశాలలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో ఇందుప్రియల్ గ్రామ యువకులు మొదటి బహుమతిని సాధించగా, క్రీడాకారులను స్థానిక సర్పంచ్ సూరంపల్లి శ్యామలకుమార్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి విజయాలు మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సాధించాలని ఆమె క్రీడాకారులను కోరారు. ఇంద్రుప్రియాల్ గ్రామాన్ని క్రీడల ఇందుప్రియాల్‌గా గుర్తింపు తేవాలని తెలిపారు. గ్రామంలోని యువకులు, వార్డు సభ్యులు, తోట కుమార్, గ్రామపంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

సాహిత్యంతోనే సమాజ మార్పు

- జాసాప రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐతా చంద్రయ్య

నవతెలంగాణ-సిద్దిపేట



సమాజం మంచి మార్గం వైపు పయనించేందుకు సాహిత్యం ఎంతో అవసరమని, అందుకు యువత సాహిత్య గ్రంథాలు చదవాలని జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐతా చంద్రయ్య అన్నారు. మంగళవారం సిద్దిపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మేధాశక్తి కలిగిన రచయితలు రాసిన రచనల పుస్తకాలను రాష్ట్ర, జిల్లా గ్రంథాలయ సంస్థల ద్వారా కొనుగోలు చేసి పాఠకులకు అందుబాటులో ఉంచాలన్నారు. పుస్తక పఠనం ద్వారా యువతలో మార్పు వస్తుందని, సమాజం మంచి వైపు పయనిస్తుందన్నారు. సమావేశంలో జాసాప సిద్దిపేట శాఖ అధ్యక్షులు ఎన్నవెళ్ళి రాజమౌళి, ప్రధాన కార్యదర్శి ఉండాళ్ళ రాజేశం, ఆర్థిక కార్యదర్శి బస్వ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా రాందాస్ గౌడ్, ప్రవీణ్ చారి

నవతెలంగాణ-మర్కుక్



సిద్దిపేట జిల్లా వంటిమామిడి మార్కెట్ కమిటిలో మర్కుక్ మండలం నుంచి ఇద్దరికి చోటు లభించింది. వంటిమామిడి మార్కెట్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మండల పరిధిలో చేబర్తి గ్రామానికి చెందిన బబ్బూరి రాందాస్ గౌడ్‌కు రెండో సారి డైరెక్టర్‌గా, మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన కటకం ప్రవీణ్ చారిని నూతనంగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎన్నికైన డైరెక్టర్లు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్సీ యాదవరెడ్డికి, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డికి, బీఆర్ ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డికి, మండల ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశాలి సమాజం అధ్యక్షుడిగా గాజుల తిరుపతి




నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పద్మశాలి సమాజంకు జరిగిన ఎన్నికల్లో భాగంగా నూతన అధ్యక్షుడిగా గాజుల తిరుపతి 319 ఓట్లతో గెలుపొందాడు. 634 ఓట్లకుగాను 628 ఓట్లు పోలవగా 6 ఓట్లు తిరస్కరణకు గురైనట్లు పోలింగ్ అధికారులు గాజుల రామచంద్రం, భాస్కర్‌లు వెల్లడించారు. ప్రత్యర్థి జిందం గాలయ్యపై 19 ఓట్ల మెజార్టీతో గాజుల తిరుపతి పద్మశాలి సమాజం అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఉపాధ్యక్షునిగా ద్యావనపల్లి రవీందర్ 273 ఓట్లతో గెలుపొందారు. నూతనంగా గెలుపొందిన అధ్యక్ష, ఉపాధ్యక్షులను పద్మశాలి సమాజం ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాజుల తిరుపతి మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధికి తనవంతుగా పాటుపడతానని పద్మశాలి కుల బంధువులు సమాజ అభివృద్ధికి కావలసిన సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలి సమాజ ప్రతినిధులు, యువజన సంఘం కార్యవర్గం, పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి రోజే సచివాలయం ప్రారంభించాలి

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాదగిరి
- నియోజకవర్గ ఇంచార్జి తాడూరు శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాదులో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని అంబేద్కర్ జయంతి రోజే ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ఇంచార్జ్ తాడూరి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే సచివాలయానికి అంబేద్కర్ పెట్టారని,, ఆయన ఆశయాలకు అనుగుణంగా అంబేద్కర్ జయంతి రోజే సచివాలయం ప్రారంభించాలన్నారు. అలాంటి మహోన్నత సచివాలయాన్ని కేసీఆర్ జన్మదినం రోజున ప్రారంభించడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజ ల కోసం పనిచేయాల్సిన ప్రభు త్వం పార్టీ మనుగడ కోసం పాటు పడుతున్నదని ఎద్దేవా చేశారు. సభ, సమావేశాలపై ఉన్న శ్రద్ధ సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ పాలన, రాష్ట్రంలో బీఆర్ ఎస్ పాలనపై ప్రజలు మండి పడుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల నుంచి తీసుకున్న డబ్బులను సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సింది పోయి ఆ పార్టీ కోసం వెచ్చిస్తున్నారని ఆరోపించారు. పీసీసీ సెక్రెటరీ దేవలపల్లి యాదగిరి, ఓబీసీఎల్ జిల్లా అధ్యక్షులు సూర్య వర్మ పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులు వేగవంతం కావాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద చేపట్టిన ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాజర్షి షాతో కలిసి మన-ఊరు మనబడి పనుల పురోగతి, ఎఫ్‌టిఓల జనరేట్, మోడల్ స్కూల్స్ పురోగతి, తదితర అంశాలపై విద్య, ఇంజనీర్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పనులు పూర్తయిన పాఠ శాలలకు పెయింటింగ్ పూర్తి కావాలన్నారు. ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ఉండేలా చొరవ చూపాలని సంబంధిత ఎంఈఓలకు సూచించారు. పనుల్లో జాప్యం చేయకుండా, పనులను నాణ్యతతో చేపడుతూ సత్వరమే పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.పలు నియోజకవర్గాల్లో పనులు నత్తనడకన సాగుతుండటం పై ఈఈ లు, డీఈల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తయిన పనులకు వెంట వెంటనే ఎఫ్‌టిఓ (పండు ట్రాన్స్ఫర్ ఆర్డర్స్) లను అప్లోడ్ చేయాలని సూచించారు. పాఠశాలల పెయింటింగ్ విషయంలో ప్రభుత్వం సూచించిన కలర్ కోడ్ రంగులు వేయాలని స్పష్టం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్, ఇంజనీరింగ్ శాఖల ఈఈలు, డీఈలు, ఎంఈఓలు, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గుమ్మడిదల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్, ఆశా వర్కర్స్, వైద్య సిబ్బంది, ఐకెపి సీసీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రేపటి(గురువారం) నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఉచితంగా కంటి పరీక్షలు చేయడమే కాకుం డా అవసరమైన వారికి అక్కడే అద్దాలను కూడా ఇస్తార న్నారు. వైద్యులకు, గ్రామ ప్రజలకు పంచాయతీ పాలక వర్గాలు సహకరించి అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. స్పెషల్ ఆఫీసర్ టి రామేశ్వర్, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, వివిధ గ్రామాల అంగన్వాడీలు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

యమ పాశాలుగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



నవతెలంగాణ-మర్కుక్

యవ పాశాలుగా విద్యుత్ తీగలు వేలాడుతున్నా, ఈ విషయాన్ని పలుమార్లు విద్యుత్ శాఖ ఆదికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని దామరకుంట గ్రామానికి చెందిన రైతులు పైతరి అజయ్, బోచ్చు అయిలయ్యాలు వాపోయారు. మంగళవారం 'నవతెలంగాణ'తో వారు మాట్లాడుతూ తమ పొలం వద్ద 5 పీట్ల ఎత్తులో మనిషి తాకే స్థితిలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై గత రెండు సంవత్సరాలు గా దామరకుంట విద్యుత్ లైన్ మెన్ హన్మంతుకు పలు మార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్ బిల్లులు మాత్రం నెల నెలా వసూలు చేస్తూ సమస్యలను గాలికి వదిలేస్తున్నారన్నారు. ఫేజ్ వైరు పోయినా, ట్రాన్స్‌పార్మర్ జెంపర్ పోయినా పైసలిస్తేనే కనెక్షన్ ఇస్తారని, లేదంటే ఆవైపు కన్నెత్తి కూడ చూడరని రైతులు వారి బాధను 'నవతెలంగాణ'తో వెల్లబోసుకున్నారు. సంబంధిత అధికారులు ప్రాణ నష్టం జరగక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్



నవతెలంగాణ-తొగుట

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రలోని ఉన్న త పాఠశాలలో 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రెండవ విడత కంటి వెలుగు కోసం వైద్య సిబ్బంది చేసిన ఏర్పాట్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ కార్యమాన్ని విజయవంతం చేసేందుకు వైద్య సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తున్న కంటి వెలుగును ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరం వల్ల కంటి చూపుతో ఇబ్బందులు పడుతున్న వారికి మందులు, అద్దాలు ఉచితంగా అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ హెజీకేటెడ్ సత్యనారాయణ, వైద్యాధికారి రాధా కిషన్, పీహెచ్‌సీ సూపర్వైజర్లు స్వామి, శ్యామల, పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఏఎన్ఎంలు రజిని, అనురాధ, అస్తాలిన్ సాయిలు, ఆశా కార్య కర్తలు స్వేచ్ఛా, కవిత పాల్గొన్నారు.

మంతూర్ గ్రామ అభివృద్ధికి నిధులివ్వాలి

- సర్పంచ్ వెంకటరామిరెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

మంతూర్ గ్రామ అభివృద్ధి పనులు చేపట్టడానికి, సమస్యలు పరిష్కరించడానికి నిధులు మంజూరు చేయాలని మంతూర్ సర్పంచ్ గొర్రె వెంకట్రామిరెడ్డి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని మన్తూరు గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో మంచినీరు విద్యుత్ డ్రైనేజ్ వంటి మౌలిక వసతులను కల్పించాలని కోరారు. దానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించి మంతూర్ గ్రామంలో పర్యవేక్షించి మిగిలిపోయిన పనుల గురించి వివిధ సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామంలోని పద్మశాలి కమ్యూనిటీ భవనానికి కూడా నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కోరగా త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బందారం సంతోష్, మంతుర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షులు సామల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

పీటీ హామండ్ పవర్ సొల్యూషన్స్‌లో వేతన ఒప్పందం



నవతెలంగాణ-పటాన్‌చెరు

కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు కార్మిక సంఘం అధ్యక్షులు, పటాన్‌చెరు మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక వాడలోని పీటీ హామండ్ పవర్ సొల్యూషన్స్ పరిశ్రమలో యాజమాన్యంతో జరిగిన చర్చల్లో కార్మికులకు రూ.11652 నూతన వేతన ఒప్పందం కుదిరినట్లు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా యజమాన్యం నుంచి వేతన ఒ ప్పందపత్రాన్ని అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శైలేందర్ సింగ్, హేచ్.ఆర్ ముత్యాలు, సిఎఫ్ఓ నరసింహ శేఖర్, జనరల్ మేనేజర్ రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు, ప్రధాన కార్యదర్శి శివకుమార్, యునియన్ సభ్యులు రవి, కుమార్, సి.హేచ్ శ్రీనివాస్,మాధవ చారి, ఆంజనేయులు, రమేష్, అనిల్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబసు మహోన్నత కమ్యూనిస్టు నేత



నవతెలంగాణ-సంగారెడ్డి

కామ్రేడ్ జ్యోతిబసు మహోన్నత కమ్యూనిస్టు నేత అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నా రు. జ్యోతి బసు 13వ వర్ధంతి సందర్భంగా కేకే భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పిం చా రు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. స్వాతం త్ర్య సమర యోధుడు, భారత కమ్యూనిస్టు ఉద్యమ తొలిత రం నేత, సీపీఐ(ఎం) వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతి బసు కార్మికులు, కర్షకులు పేదలకోసం చివరివరకు పని చేశారన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 ఏండ్ల పాటు సీఎంగా సేవలు అందించి చరిత్ర సృష్టించిన నేత జ్యోతి బసు అని అన్నారు. అవినీతికి తావు లేకుండా ఆదర్శ పాల న చేశారన్నారు. ఆయన చూపిన బాటలో నడ పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సరళీకరణ విధానాల కు, మ తోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలు పుని చ్చారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, నాయ కు లు బాగారెడ్డి, కృష్ణ, ప్రసన్న, చంద్రయ్య, దేవరాజు పాల్గొన్నారు.

సిద్ధులు పర్యటించిన ప్రాంతం సిద్దిపేట

- టీటీడీ బోర్డు సభ్యులు ముర్రంశెట్టి రాములు



వతెలంగాణ-సిద్దిపేట

సిద్దులు పర్యటించిన ప్రాంతం సిద్దిపేట అని, సిద్దిపేటలో ఎలాంటి కార్యక్రమాలు చేసినా విజయవంతం అవుతాయని టీటీడీ బోర్డు సభ్యులు ముర్రంశెట్టి రాములు అన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని వైశ్య భవన్‌లో పుంగనూరు గోవుకు నారదుడు అని నామకరణం చేసి, స్వాతి, సునంద గోశాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రాజేశం గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను రక్షించడం అందరి బాధ్యత అని, గోవులతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అ ధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గంప రామచంద్రరావు, వైశ్య భవన్ ప్రతినిధులు రవీందర్, శ్రీనివాస్, బుచ్చయ్య, తోడుపునూరి కృష్ణవేణి, రవి, వేణుగోపాల్, విజయలక్ష్మి, శంకర్, వెంకన్న, భాస్కర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలి



జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ-కొండపాక

విద్యారంగంలో జిల్లాను అగ్రగామిగా నిలపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులదేనని డీఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) డైరీని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంశ్రీ, మన ఊరు-మనబడి కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నాయన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాలలో గత సంవత్సరం జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం దాన్ని నిలబెట్టుకోవడంలో అందరూ కృషి చేయాలని కోరారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత విద్యాశాఖదే అన్నారు. జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు రామస్వామి, భాస్కర్, రంగస్వామి, ముక్తేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్, రాష్ట్ర నాయకులు తిరుపతి, శ్రీనాకర్ రెడ్డి, సింగుజు జనార్ధన్, మహేందర్ రెడ్డి వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవదాసు, రవి, చారి, తిరుపతి రెడ్డి, రమణ, బుచ్చిరెడ్డి, సతీష్, రామ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిష్టారెడ్డి, లింగమూర్తి, లోకేష్, స్వామి గౌడ్, తిరుపతి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

ఆలయ నూతన పాలక వర్గాన్ని ప్రకటించిన మంత్రి హరీశ్ రావు

- చైర్మన్‌గా కలకుంట్ల రంగాచారి

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

పుల్లూర్ బండపై వెలసియున్న సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మి నృసింహ స్వామి ఆలయ నూతన పాలక వర్గాన్ని మంత్రి హరీశ్ రావు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 800 ఏళ్ల చరిత్ర కలిగిన ఏక శిలపై వెలసియున్న శ్రీ లక్ష్మి నృసింహ ఆలయం గొప్ప మహిమాన్వితమైనదని, ఎన్నో ఏళ్ళుగా వంశ పారం పర్యంగా అర్చకులుగా కొనసాగుతున్న ఆలయ అభివృద్ధికి సేవలు చేస్తున్న ఈ ఆలయ పూజారి, సీనియర్ జర్నలిస్ట్ కలకుంట్ల రంగాచారిని ఆలయ చైర్మన్‌గా నియమించామన్నారు. గ్రామంలో పార్టీలో, ఆలయంలో సేవలో ఏళ్ల నుంచి కష్టపడ్డ కార్యకర్తలకు పాలక మండలి సభ్యులుగా నియమించి తగిన గుర్తింపు ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలిని మంత్రి హరీశ్ రావు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో , ఆలయ అభివద్ధికి పాలక వర్గం కతజ్ఞతతో పని చేయాలన్నారు. సభ్యులుగా కలకుంట్ల వెంకట నర్సింహ చారి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా కోడూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లెల సుధాకర్, ములుగు లక్ష్మీ మల్లేశం, సీత గొల్ల శ్రీనివాస్, గొడుగు



అంజయ్య, కుంచం బాలయ్యలను మంత్రి నియమించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సర్వం సిద్ధం

కరపత్రం ఆవిష్కరించిన ఆలయ నూతన పాలకవర్గం, అర్చకులు

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

పుల్లూరు బండపై వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నూతన కమిటీ చైర్మన్, వంశపారంపర్య అర్చకులు రంగాచార్యులు, సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్‌లు తెలిపారు. మంగళవారం ఆలయ పాలక వర్గం సభ్యులతో కలిసి ఈ నెల 20 నుంచి 24 వరకు కొనసాగనున్న జాతర కరపత్రాలను అలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నే అత్యంత ప్రాచీన దేవాలయాల్లో పుల్లూరు బండ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం ఒకటని, ఈ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు ప్రతి సంవత్సరం హాజరై స్వామివారికి భక్తిశ్రద్ధలతో కొలవడం జరుగుతుందన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా



లక్ష్మీనరసింహస్వామి ప్రతితీ పొందారని తెలిపారు. ఈ జాతరకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి భక్తులు రావడం జరుగుతుందని, మంత్రి హరీశ్ రావు సహకారంతో ఆలయం వద్ద అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకులు, కలకుంట్ల నర్సింహాచార్యులు, కష్ణమాచార్యులు, ఆలయ పాలకవర్గం సభ్యులు, వార్డు సభ్యులు రమేష్, స్థానిక నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా కేసీఆర్ బాల్య మిత్రుడు

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా సీఎం కేసీఆర్ బాల్య మిత్రుడు జహంగీర్‌ను మూడోసారి నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా జహింగీర్, ఉపాధ్యక్షులుగా కోడూరి భూపాల్ రెడ్డి, మెంబర్లుగా బి రాందాస్, ఎం కృష్ణ మూర్తి, జె బాలయ్య, ఈ బాపురెడ్డి, బి తిరుపతి నాయక్, ఏ మహాలక్ష్మి, జి కుమార్ యాదవ్, కే ప్రవీణ్ చారి, రెడ్డి బాలమణి, టి సురేష్, వి చంద్రశేఖర్ రెడ్డి, నిమ్మకాయల గణేష్, చైర్మన్ ఫాక్స్ వర్గల్, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ సిద్దిపేట్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ములుగు, సర్పంచ్ గ్రామ పంచాయతీ చిన్న తిమ్మాపూర్‌లను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జహంగీర్ మాట్లాడుతూ మూడోసారి తనకు బాధ్యతలను అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందని, తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని ఆయన అన్నారు.



నిరుపేద కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-రాయపోల్

నిరుపేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటూ కష్టాలలో ఆదుకోవడమే చెలిమి ఫౌండేషన్ లక్ష్యంగా పనిచేస్తుందని అధ్యక్షులు గుర్రం తులసి దాస్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పంగ యాదగిరి మరణించగా అతని భార్య శ్యామల గజ్వేల్ మండలం కొడకండ్ల పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరి అకాల మరణం బాధాకరమని వీరికి ఇద్దరు కూతుర్లు దివ్య, భాను ఉన్నారన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో వీరికి ఏ ఆధారం లేదని, చెలిమి ఫౌండేషన్ తరపున రూ.3,500లు విలువ చేసే నిత్యావసర సరుకులు, రూ. 6,500 నగదును అందజేయడం జరిగిందన్నారు. నిరుపేదలకు సహాయం చేయడంలో చెలిమి ఫౌండేషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెలిమి ఫౌండేషన్ కోశాధికారి



దొంతుల ఆనంద్, సభ్యులు టెంట్ నర్సింలు, పెద్దూరి శ్రీనివాస్, యాట ఆంజనేయులు, ఎక్కలదేవి కనకరాజు, భువనగిరి రవీందర్, మంగళంపల్లి సత్యనారాయణ, తూం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాణే బ్రేక్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్ : రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ఎస్సై శంకర్ అన్నారు. మంగళవారం 33వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో గజ్వేల్ పోలీస్ వారి సహకారంతో వాహన చోదకులకు రోడ్డు భద్రతా అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా కార్లు నడిపే వారు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వంటి సూచనలతో పాటు కరపత్రాలను పంపిణీ చేసినారు. ప్రతి వాహన దారులు ప్రత్యేక సూచనలు పాటించాలని తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ సురేఖ బస్ డ్రైవర్లకు రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీ కె నాగేశ్వర్ రావు, సేఫ్టీ ఆఫీసర్ శ్రీ దామోదర్, ప్లాంట్ ఇంజనీరింగ్ మేనేజర్ పి. జంగా రెడ్డి, మౌల్డ్ ఇంజనీరింగ్ మేనేజర్ శ్రీ పుండరీకాక్షయ్య, హెచ్ ఆర్ అసిస్టెంట్ మేనేజర్ సురేందర్ రెడ్డి, నవీన్, ప్రొడక్షన్ సిబ్బంది ప్రసాద్ , హేమంత్ , శివ ప్రసాద్, ట్రాఫిక్ సిబ్బంది కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన మహిళకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామానికి చెందిన అంకుంపల్లి సంగయ్య, అతని భార్య గంగామణి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హైదరా బాద్‌లోని అమీర్‌పేట్‌లో గల వెల్‌నేస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామ ర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

బాధితుడికి రూ.2లక్షల ఎల్‌ఓసీ అందజేత



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ మండలంలోని శేరి తాండాకు చెందిన దేవిసింగ్ కుమారుడు రమేష్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా బాధిత కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,00,000 ఎల్‌ఓసీని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం అందజేశారు.

ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని మంగాపూర్ గ్రామంలో ఎరువుల వాడకంపై రైతులకు వ్యవసాయ శాఖ దౌల్తాబాద్ క్లస్టర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించ ారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ.. వరిలో భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా(పిఎస్‌బి) వాడుటపై క్షేత్రస్థాయిలో పంట పొలాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని రైతులకు సూచించారు. వాజిద్, సత్యనారాయణ, ఎల్లయ్య యాదమ్మ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణి

నవతెలంగాణ-ములుగు

చలికి అలమటిస్తూ నిరాశ్యులైన వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన ములుగు మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి సహకారంతో వృద్ధులకు చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి దుప్పట్లను మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఉద్దేశంతో ములుగు మండలంలోని తునికి బొల్లారం గ్రామంలోని 350 మందికి వృద్ధులకు దుప్పట్లను అందించినట్లు తెలిపారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ వృద్ధులకు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల మానవత్వ విలువలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు గౌడ్ సరూప రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సంజీవరెడ్డి వెంకటేష్ మహేష్ అనిల్, నరసింహారెడ్డి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

